# పెట్టెలో జన్మించుట

## Born in a Box

ఈ రోజున భూగ్రహము మీద ఏడువందల ఇరవైకోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారు. ఈ ఉపోద్ఘాతము చదివే సమయానికి ఈ సంఖ్యను "సూర్యుని క్రింద" జన్మించిన వారిని కలుపుట, మరణించిన వారిని తీసివేయుట ద్వారా సవరించుకొన వచ్చును. 2050 కల్ల ప్రపంచ జనభా పదివందల కోట్ల "జీవాత్మలకు" పెరగవచ్చునని అంచనావేయబడినది. ఒక వేళ ఇంకా ఎక్కువే అవవచ్చును. వీరిలో ప్రతి ఒక్కరి ఆత్మ ఒకే దేవుని దగ్గర నుండి వచ్చినది. ప్రపంచమంతటా ఉన్న ప్రజలందరికి ఒకే విధమైన సహజ కోరికలు ఉండుటవలన ఇది వాస్తవము. అనగా, పుట్టిన ప్రతి బిడ్డకు ఆహారము, వస్త్రములు, నివాసము అవసరము. వారికి ప్రేమ, భద్రత కూడ అవసరమై యున్నవి. వారు సాధించాలను కొంటారు మరియు స్నేహితులను కలిగి ఉండవలెనను కొంటారు. దేశములన్నిటిలో పరిపక్వత చెందిన ప్రజలందరిలో, ఈ కోర్కెలు తృప్తిపరచ బడుటకే, కాలము, శక్తి వినియోగించబడు తుంది. మనలను సృజించిన దేవునికి, "జీవాత్మలను" ఎలా సృజించినాడో తెలుసు కాబట్టి తన ప్రకృతి సంబంధమైన మరియు ఆత్మసంబంధమైన నియములను గౌరవించు వారికి, ఆయన వాటిని తృప్తిపరుస్తాడు (మత్తయి 6:25-34). తమ సృష్టికర్త మరియు ఇతరులు తమను మంచిగా చూడాలని ప్రజలు కోరుకొంటారు. మంచిగా చూడబడుటనే బైబిలు "మహిమ" అంటుంది. దేవుడు ప్రపంచములను నిర్మింపకముందే, మహిమ కొర్కైన మానవుల సహజ అవసరతలను తృప్తిపరచు ప్రణాళిక తన మనస్సులో కలిగిఉన్నాడు (1 కొరింథీ. 2:7).

జీవాత్మలన్నింటిని సృజించిన దేవుని యొద్దనుండి మానవుల ఆత్మవస్తుంది. తల్లిగర్భమునందు భౌతిక శరీరము రూపు దిద్దుకొనునప్పుడే ఆత్మ దానిలో ప్రవేశిస్తుంది (లూకా 1:41). ఆ ఆత్మే మనస్సు హృదయము, మనస్సాక్షితో మానవుల "నేను" అవు తుంది (ఎఫెసీ. 4:22-24). "నేను" (ఆత్మ) అనునది దేవుని పోలికలో దేవుని ద్వారా రూపించబడినది; కాబట్టి బిడ్డ శరీరము తల్లి లేక తండ్రి యొక్క రూపములో ఉండ వచ్చును. ప్రతి బిడ్డయొక్క ఆత్మ దేవుని నుండి అనుగ్రహింపబడుతున్నందుకు దేవునికి స్తోత్రములు! దేవుని కుమారుడని తన వాదనను కాపాడుకొనుచుండగా, యేసు కీర్తన 82:6-8ని సూచించినప్పుడు ఆయన మనస్సులో ఇదే ఉండి ఉండవచ్చును: "మీరు దైవములని నేనంటినని మీ ధర్మశాస్త్రములో వ్రాయబడి యుండలేదా?" (యోహాను 10:33-36 చూడండి). "ప్రతి మనిషిలో కొంత మంచి ఉన్నదని" తరచుగా చెప్పబడు తుంది. వాస్తవమేమిటంటే, మనందరిలో కొద్దిగా దేవుడున్నాడు. పిల్లలలో కనిపించు ఈ గుణము, మన శీలము, వ్యక్తిత్వమును అధిగమించనివ్వవలెను (మత్తయి 18:2-4).

దేవుని పిల్లలుగా అభివృద్ధిచెందు శక్తి మానవులందరూ కలిగిఉన్నారు (మత్తయి 5:9, 16, 48). మన ఆత్మలు దేవుని స్వరూపములో నిర్మింపబడి ఆయన యొద్దనుండి వస్తున్నవి గనుక ఇది జరుగుతుంది (హెబ్రీ. 12:9; యాకోబు 3:9). వారెందుకు ఎలా సృజింపబడినారను దానిని గూర్చి దేవుని వాక్యమును చదువుట ద్వారా విశ్వాస ద్వారము తెరవకపోవుటవలన అనేకులు తమ శక్తిని వినియోగించుటలో తప్పి పోతున్నారు.

ప్రస్తుత ఏడువందల ఇరవై కోట్ల జీవాత్మలు కొంతకాలము భూమిమీద నివ సిస్తాయి. మోషే 70, 80 సంవత్సరములని చేసిన ప్రకటన కొన్ని దేశాలలో ఇంకా నిలిచి ఉంది (కీర్తన 90:10). అతని, ఆమె శరీరము నుండి ఆత్మ వెళ్ళిపోయినప్పుడు వ్యక్తికి భౌతికమరణము సంభవిస్తుంది (ప్రసంగి 12:7; హెబ్రీ 9:27, 28). ప్రజలందరు వివిధ పరిసరములలో జన్మించినారు; పరిసరాలు భౌతిక, సాంఘిక పరిస్థితుల ద్వారా రూపింపబడతాయి. అవును ఒకే కుటుంబములోని పిల్లలకు కూడా అలాగే జరుగు తుంది. వారి జీవిత నిర్మాణ దశలలో వారి పరిసరాలు ఒక "పెట్టె"ని ఏర్పరుస్తాయి, "సూర్యుని క్రింద" జీవిస్తున్న అధిక సంఖ్యాకులైన ప్రజలు వారిజీవిత కాలమంతా పెట్టెలోనే ఉండిపోతారు. మనము భూమి మీద భౌతిక దేహములలో జీవిస్తూ ఉండగా, మానవుల జీవితమును గూర్చి ప్రసంగి"లో రాజైన సొలొమోను ఊహించిన జ్ఞానమున్నది.

> *ప్రసంగినైన నేను యెరూషలేమునందు ఇశ్రాయేలీయుల మీద రాజునైయుంటిని. ఆకాశము క్రింద జరుగునది అంతటిని జ్ఞానముచేత విచారించి గ్రహించుటకై నా మనస్సు నిలిపితిని; వారు దీనిచేత అభ్యాసము నొందవలెనని దేవుడు మానవులకు ఏర్పాటుచేసిన ప్రయాసము బహు కఠినమైనది. సూర్యుని క్రింద జరుగుచున్న క్రియల నన్నిటిని నేను చూచితిని; అవి అన్నియు వ్యర్థములే, అవి యొకడు గాలికై ప్రయాస పడినట్లున్నవి.* ప్రసంగి 1:12-14

భూమిమీద భౌతిక దేహములో దేవుని దగ్గరనుండి వచ్చిన ఆత్మతో ఉన్న వ్యక్తిని చిత్రించుటకు, ఈ చిన్న పుస్తకములో రెండు డజన్ల సార్లకంటె ఎక్కువసార్లు "ఆకాశము క్రింద," లేక "సూర్యుని క్రింద" అను మాటను సొలొమోను ఉపయో గించినాడు. ప్రతి వ్యక్తి వారు పరిపక్వత చెందిన స్థాయిలో "మంచి చెడులను ఎరుగు" బాధ్యత కలిగిఉన్నారు (ఆది. 3:22). దేవుని నిబంధన మీరినందుకు మానవులు ఆదాము, హవ్వలను నిందించవచ్చును; అయితే, పరిపక్వత చెందిన ప్రజలమందరము చెడుకు బదులుగా మంచిని ఎన్నుకొను బాధ్యత కలిగియున్నాము (రోమా 12:21). మత సంబంధమైనదో లేక మత సంబంధము కాని సంగతోకాదది. ప్రతి వ్యక్తి మనము నమ్మినది మంచి, చెడని తెలిసికొనుటకు పోరాడవలెను. "జీవమనగానేమో" వివరించు మన సృష్టికర్తయైన దేవుని చట్టములను మనము గుర్తించనట్లయితే, సొలొమోను చెప్పినట్లుగా మన జీవితములు వ్యర్థము. యేసుక్రీస్తు యొక్క వ్యక్తిత్వము, బోధలు దేవుని క్రొత్తనిబంధననందలి జీవనియమము. యోహాను 1:1-5; హెబ్రీ. 8:10చూడుము.

"సూర్యుని క్రింద" అనేక వ్యత్యాసమైన విషయములను గూర్చిన జ్ఞానమును దేవుడు సొలొమోనుకు అనుగ్రహించియున్నాడు. ఆయన భూసంబంధ జ్ఞానము ఆయన సమకాలికులకంటె, మరియు ఆయన ముందుతరముల వారికంటె అధికమైయున్నది (1 రాజులు 4:29-34). అతడు జీవితపు అనేక విషయములను గూర్చి ఆలోచించి, ఇప్పుడు "సూర్యుని క్రింద" జీవించుచున్న వారందరికి ఆసక్తి కలిగించునట్లు కనీసం రెండు ముగింపులకు వచ్చినాడు. ఒకటి ఆదాము, హవ్వలు; దేవుడు మానవులతో చేసిన మొదటి నిబంధనను మీరుటవలన ప్రజలందరికి సంభవించినది- "బుద్ధి హీనులను గూర్చినట్లుగానే జ్ఞానులను గూర్చియు జ్ఞాపకము ఎన్నటికిని యుంచబడదు" ప్రసంగి 2:16; ఆది. 2:15-17; 1 కొరింథీ. 15:22 చూడండి.

"సూర్యుని క్రింద మన జీవితపు పెట్టె"లో మనము జీవించుచుండగా మనస్థాయి, సాధనలతో సంబంధము లేకుండ, మనము అందరము ఒకే అంతమునకు వస్తాము- మనమందరము భౌతికముగా మరణిస్తాము. యేసుక్రీస్తు మానవవతారము ద్వారా మనకు "కృపాసత్యములు" అందుబాటులో లేనట్లయితే మానవులకు జీవితము నిజముగా "వ్యర్థము" మరియు "గాలికై ప్రయాసపడటము" అవుతుంది (యోహాను 1:17). దేవునిరాజ్యములో నిత్యజీవమునకు సంబంధించి యేసుక్రీస్తు కలిగిఉన్న "దేవుని జ్ఞానము"ను సొలొమోను స్వతంత్రించుకొనలేదు; అయితే, మంచి చెడులు వివేచించు సామర్థ్యము కలిగియుండుట వలన ప్రజలు బాధ్యులని అతనికి తెలియును. ప్రజలం దరికి ఆసక్తి కలిగించు అతని ముగింపులలో ఇది మరొకటి.

> *ఇదంతయు వినిన తరువాత తేలిన ఫలితార్థమిదే; దేవునియందు భయభక్తులు కలిగి యుండి ఆయన కట్టడలననుసరించి నడుచు చుండవలెను, మానవ కోటికి ఇదియే విధి. గూఢమైన ప్రతి అంశమును గూర్చి దేవుడు విమర్శచేయునప్పుడు ఆయన ప్రతి క్రియను అది మంచిదేగాని చెడ్డదేగాని, తీర్పులోనికి తెచ్చును.*
> *ప్రసంగి 12:13, 14*

మన జీవితపు పెట్టెనుండి మన ప్రతి యొక్కరి పుట్టుక యొక్క పరిసరములలోని వ్యత్యాసము: ఉదాహరణకు, 1929లో ఒక వ్యక్తి, అమెరికాలోని, ఆర్కన్సాస్ రాష్ట్రం, న్యూపోర్ట్ పట్టణమునకు వెలుపల కొన్ని మైళ్ళదూరములో కాకసియ తలిదండ్రులకు పుట్టి ఆ పరిస్థితులలో పెట్టెలో అభివృద్ధిచెందినాడు. ఈ పుట్టుక యొక్క పరిస్థితి ఒక ఆఫ్రికా అమెరికన్ కుటుంబములో ఒక మురికి రోడ్డు ప్రక్కన పుట్టిన బిడ్డకంటె, ఆ బిడ్డకు వ్యత్యాసమైన జీవితపు పెట్టెని రూపొందించటం ప్రారంభమవుతుంది. క్రొత్తగా జన్మించిన ఈ ఇద్దరి "జీవితపు పెట్టెలు" వారు ఆఫ్రికాలో పుట్టినా, ఐరోపాలో పుట్టినా బలమైన మార్పు కలిగిఉంటాయి. అయితే, పిల్లలు నేర్చుకొనేదాని కంటె వారి పుట్టుకల ప్రభావము తక్కువ గుర్తింపు కలిగి ఉంటుంది. పిల్లవాడు రూపుదిద్దు కొంటున్న సం॥లలో నేర్చుకొను పద్ధతినే అనుకూలముగా నేర్చుకొనుట అంటారు. మన వేలిముద్రలు, డి.యన్.ఎ మన గుర్తింపుకొరకు మన న్యాయవిధానమునకు చక్కగా ఉపయోగపడ తాయి. మనము అనుకూలముగా నేర్చుకొను వివిధములైన వ్యక్తిగత దశలు శాంతి కొరకైన ప్రపంచ సాంఘిక క్రమమునకు ఎల్లప్పుడు పనిచేయవు. "సూర్యుని క్రింద" పుట్టి, నేర్చుకొనుచు, చలించుచు, యుద్ధములలో పాలుపొందు వ్యక్తుల "జీవిత పెట్టెలలో" వ్యత్యాసము అనేక యుద్ధముల ద్వారా కనుగొనబడుతుంది.

పిల్లలు ఇతరులను గమనించుట ద్వారా వారి అహం హద్దులలో (జీవిత పెట్టెలో) వారి మానసిక పరిసరాలలో అభివృద్ధిచెందు దానిని ఎక్కువగా నేర్చుకొంటారు. మన మానసిక, భౌతిక సామర్థ్యములను అభివృద్ధి పరచుకొనుచు మనం ప్రత్యేకంగా రూపు దిద్దుకొను సంవత్సరములలో, ఎల్లప్పుడూ మన సాంఘిక అవసరతలు తీర్చబడకపో వచ్చును, అలాంటి సందర్భములలో "సూర్యుని క్రింద" మన జీవితముల కొరకైన మన సృష్టికర్త ఉద్దేశమును అది నెరవేర్చలేదు. వినుట, చదువుట, ఆలోచించుట మరియు పనిచేయుట ద్వారా నేర్చుకొనుటకు మన సామర్థ్యములను అభివృద్ధిపరచు కొననంతవరకు ప్రతిమానవునికి అనుకూలముగా నేర్చుకొనుట ఒక జీవతపు సత్యము. పిన్న వయస్సులో అనగా పదమూడు సంవత్సరముల వయస్సులోపులో మనకొరకు మనము ఆలోచించటం ప్రారంభమవుతుంది; అయితే, తరువాత యౌవన సంవత్స రములలో, యువకులు వారిని వారు స్వతంత్రులుగా చేసికొను సామర్థ్యము పొంది నప్పుడు, అవసరమయితే, వారి కుటుంబము రూపొందించిన "జీవిత పెట్టె" నుండి స్వతంత్రముగా ఉండగలరు. అయినప్పటికి, ఒక వ్యక్తి యొక్క మానసిక ఆత్మీయ పరిసరాలు, వారు నివసిస్తున్న సమాజములోని మానవుల లోకజ్ఞానము ద్వారా రూపుదిద్దు కొనవచ్చును. ఈ కారణమును బట్టే "ప్రజలు సాధారణముగా తమ తలిదండ్రుల, బంధువుల మతమును అంగీకరిస్తారు" అని చెప్పబడిన మాట మనం వింటున్నాము.

ఈ సమయములో "సూర్యుని క్రింద" జీవిస్తున్న ఏడువందల ఇరవై కోట్లమంది ప్రజలు, మనము ఎన్నుకొనని జీవిత పరిస్థితులలోనికి ఎలా పుడుతున్నామో చూపించుట కొరకు మాత్రమే పైన చెప్పబడినవి ఏర్పాటు చేయడమైనది. ఆ పెట్టెను పగులగొట్టి అనుకూలమైన వ్యక్తిగత నిర్ణయం తీసికొనక పోయినట్లయితే **మనమందరము మనము పుట్టిన "జీవిత పెట్టె" పరిస్థితులలోనే బ్రతికి చనిపోతాము.** అనుకూలమైన అంటే నాకు నేను ఎన్నుకొనుట! మరియు యౌవనులైనవారు నేర్చుకొను పద్ధతి యొక్క స్వభావమును బట్టి, మరీ అవసరమైతే, వారి పెట్టెను పగలుగొట్టుట, వారు మనస్సులో, హృదయములో, మనస్సాక్షిలో మరియు శరీరములో పరిపక్వత చెందనంతవరకు జరుగదు. ఏదో ఒక దశలో ప్రజలు వారి "జీవిత పెట్టె" యొక్క మూత మూసివేయ వచ్చును మరియు అదే సమయములో క్రొత్త దృక్పథముతో వారెదుర్కొను పరిస్థితులను చూచుట ఎప్పటికి నేర్చుకొనరు. మనమెదుర్కొను గుర్తింపు కలిగిన పరిస్థితులను వాటి ద్వారా చూచునట్లు, దృక్పథము అంటే "కళ్ళజోళ్ళుగా" వివరించవచ్చును. వ్యక్తి యొక్క "లోక దృక్పథము"గా పిలువబడు దాని

ద్వారా ఈ అద్దాలు పాక్షికముగా అభివృద్ధి చేయబడినవి. కొంతమంది యొక్క లోక దృక్పథము "జీవితపు పెట్టె"ని ఏర్పాటు చేసికొనిన కొందరి నుండి అప్పుతెచ్చుకొన్నవై ఉంటాయి. ఈ వరుస పాఠముల యొక్క గురి మనము జీవిస్తూ చలిస్తున్న మానసిక, ఆత్మీయ పరిసరములనుండి మనలను సృజించిన దేవుని తెలిసికొనుట. మనము ఆయన వాక్యము చదివి దానిని నమ్ముటకు నిర్ణయించుకొని, మనము నమ్మినది సత్యమని మనం సమర్పించుకొని విశ్వాసములో జీవించినట్లయితే, ఆయనను మనం ఎరుగగలము.

సూర్యుని క్రింద ఈ సమయము వరకు అతడు/ ఆమె జీవిస్తున్న వారి జీవితములలో, అతడు/ ఆమె, తలిదండ్రులు, ఇతర కుటుంబసభ్యులు లేక సమాజము ద్వారా చిక్కుబడినట్లు పరిపక్వత చెందినవారు గమనించు కొన్ని "జీవిత పెట్టెలు" క్రిందవ్వబడినవి. ఇప్పటి జీవము విషయములోను రాబోవు జీవము విషయములోను (1 తిమోతి 4:8) వారి జీవిత వాస్తవము వైపు చూచు క్రొత్త మార్గమును ఆలోచించుట కొరకు, వారి ప్రత్యేక "పెట్టెపై మూతతీయుటకు" కొన్ని సూచనలు ఇవ్వబడుచున్నవి. "ఒకడు తన నిత్యమైన ఉనికిపట్టునకు పోవుచున్నాడు. వాని నిమిత్తము ప్రలాపించువారు వీధులలో తిరుగుదురు" ప్రసంగి 12:5, దానిముందు తరువాత వాస్తవమును గూర్చి సత్యమును మనము సరిగా దృష్టించాలి.

భూమి మీద జీవిస్తున్న పరిపక్వత చెందిన ప్రతి వ్యక్తి నాస్తిక కుటుంబము లోనో, ఆస్తిక కుటుంబములోనో పుట్టి ఉంటాడు. చాలా సందర్భములలో ఈ కుటుంబ ఏర్పాటులో వారు రూపు దిద్దుకొను సంవత్సరములలో వారి లోక దృక్పథమునకు అతడు/ఆమె పునాదిని అభివృద్ధి పరచుకొంటారు. ఆస్తికులు, మనము "సూర్యుని క్రింద" జీవించుట చాలించిన తరువాత జీవితము కొనసాగుతుందని నమ్ముతారు. నాస్తికులు నమ్మరు. రెండు గుంపుల ప్రజలు "మంచి చెడు"లను వివేచించు సామర్థ్యము కలిగి ఉన్నారు. ఆదాము హవ్వలు దేవునితో నిబంధన మీరుటవలన మంచి చెడులు వివేచించు బాధ్యత, సామర్థ్యము నాస్తికులు, ఆస్తికులు కూడ పొందియున్నారు. ఆది. 2:16, 17; 3:22 ప్రకటనలను ప్రజలందరు అంగీకరించక పోయినప్పటికి, వారింకా మంచి చెడులు వివేచించు సామర్థ్యము కలిగియున్నారు మరియు అది వారికి తెలుసు. వారు జాగరూకులై ఉండునట్లు దేవుడు దానిని వారి మనస్సులు, మనస్సాక్షులలో ఏర్పాటు చేసియున్నాడు తరచుగా అది బాధా కరముగా ఉంటుంది. ఒక వ్యక్తి యొక్క సొంత న్యాయ తీర్పు పద్ధతి ద్వారా అపరాధముతో వాతవేయబడి ఉన్న మనస్సాక్షి, మహిమ కొరకైన అతని/ ఆమె అవసరతను దొంగిలిస్తుంది. కాబట్టి బాధాకరముగా ఉంటుంది (రోమా 2:14, 15).

తత్వవేత్తలు ఏది మంచిదో ఏది మంచిదికాదో నిర్ణయించుటకు తరతరాలుగా ప్రయత్నిస్తున్నారు. మనము తరచుగా వారిని జ్ఞానులు లేక పండితులు అని సూచిస్తూ ఉంటాము. సొలొమోనువలె వారు మానవజ్ఞానానుసారము జ్ఞానులు "క్రీస్తునందు" దేవుని జ్ఞానమును వారు అంగీకరించలేదు గనుక వారు దైవికమైన వ్యక్తిగా దేవుని ఎరుగుటలో తప్పిపోయినారని అపొస్తలుడైన పౌలు చెప్పియున్నాడు (1 కొరింథీ. 1:20-23).

నాస్తిక కుటుంబాలు మానసిక సిద్ధాంతములను అనుసరించవచ్చును లేక "వారి కన్నుల యెదుట ఏది సరైనదిగా కనిపిస్తుందో" దాని ప్రకారము వారు జీవించవచ్చును (సామెతలు 14:12). "నాస్తిక పెట్టెలో" ఉన్న ప్రజలు నాస్తిక పెట్టెను పగులగొట్టుట కొరకు, ఆస్తిక సాహిత్యమును చదువుట లేక వినుట ద్వారా దేవుని గూర్చి ఎరుగవచ్చును. బహుశా, వారు ప్రకృతి పనిచేయుటలో సర్వశక్తి ఏదో ఉందని నిర్ణయించవచ్చును అయితే దైవికమైన వ్యక్తిగా "దేవుని ఎరుగుట"కు అది వారికి సహాయపడదు (యోహాను 8:54, 55; రోమా1:20).

ఆస్తికులు రెండు విశాల గుంపులుగా కూడియున్నారు:

**ఏకదేవోపాసకులు:** ఒక్క దేవునియందు నమ్మికయుంచువారు.

**బహుదేవతావాదులు:** అనేకమంది దేవుళ్ళు కలరని నమ్మువారు.

మెస్సీయ, నజరేయుడైన యేసుగా రాకముందు, వచ్చిన తరువాత ఐగుప్తీ యులు, రోమనులు, గ్రీకులు బహుదేవతా మతమును అభ్యసించినారు. ప్రస్తుతము గ్రీసు మరియు ఇతర స్థలములలో గ్రీకు సంబంధమైన బహుదేవ తారాధన చురుకుగా పునర్నిమింపబడుతూ ఉంది. నవీన బహుదేవతారాధన గుంపులు ఇండియాలో మరి కొన్ని ఇతర దేశాలలో చురుకుగా ఉన్నాయి. మొత్తము మీద ఇండియాలోని ఈ గుంపులు హిందూమత సంబంధమైనవిగా గుర్తింపబడినవి. కొంతమంది వారి జీవిత విధానముగా కేవలం హిందువాదు లుగా గుర్తింపబడినారు, ఎందుకంటె కొన్ని మతాలలో ఉన్నట్లు సాధారణ వ్యక్తిత్వాలు దానిలోలేవు. ఉపనిషద్‌లు, వేదాంతములు మరియు భగవద్గీత హిందువుల సాహిత్యము.

ప్రతి జీవిలోను ఆత్మయున్నదను మతము (Animism) ఏ సాహిత్యము కలిగిలేదు. ప్రజలు దీనిని సాధరణముగా అభ్యసిస్తూ ఉంటారు, ఎక్కువగా ఆఫ్రికా కొండజాతులవారు, జంతువులలో, మొక్కలలో మరియు కొన్ని అచేత నమైన వస్తువులలో "ఆత్మ స్వభావము" ఉన్నదని నమ్ముతారు.

ఇంకా బహుదేవతారాధనను అభ్యసించు అనేక మతాలు ఈశాన్యదేశాలలో ఉన్నాయి. ప్రస్తుతము "సూర్యుని క్రింద" అనే క గుంపులు వలస వెళ్ళి జీవించుట వలన భౌగోళిక ప్రాంతముల ద్వారా మతములను ఇక ఎంత మాత్రము వివరించలేము. ఇప్పుడు పాశ్చాత్య ప్రపంచమంతటిలో, బహు దేవత, ఏకదేవుని నమ్ము కుటుంబాలలో పుట్టు పిల్లలు ఒకే భవన సము దాయములలో నివసిస్తున్నారు.

అనేక సందర్భములలో, "బహుదేవత పెట్టె"లో తమ్మును తాము కనుగొన్న ప్రజలు, వారి అనేక దేవతలను ఛేదించి, వారి "జీవిత పెట్టె"ను తెరచుట కొరకు వారు ఖురాన్‌నో లేక బైబిలునో విని అర్థము చేసికొనవలసిన అవసరం ఉన్నది (1 కొరింథీ. 8:5, 6). అయితే సాహిత్యము కలిగిలేని మతగుంపులు ఉన్నచోట వారి ప్రత్యేక మతమును గూర్చి ఎరుగుటకు ఇతర వ్యక్తులు చెప్పినది వినవలసిన అవసరం ఉన్నది. బహాయ్‌లు నిరంతర బయల్పాటును నమ్ముతారు. ఇతరులు చెప్పుదానిని వినుటవలన ప్రజలు ఇప్పుడు తాము జీవిస్తున్న "జీవితపు పెట్టె"లో బందీలవుతున్నారు. అన్నిమతములలో ప్రజలు విభజనకు "పిలువ బడకపోవుటకు" ప్రధాన కారణము ఇతర ప్రజలు చెప్పునది వినుట. వారి మతాలు అందించు వ్రాత ప్రతులనుండి నేర్చుకొనిన ప్రజలు మాకు తెలుసు అనుకొను ప్రజల మాటలు వినవలసి వస్తుంది. చరిత్ర అంతట అన్నిమతములలో అబద్ధ ప్రవక్తలకు ఇది లాభదాయక వ్యాపారమయింది (2 పేతురు 2:1-3). ఇతర మతాలకంటె, క్రైస్తవ విశ్వాసులు ఎక్కువ విభజనలను అనుభవిస్తున్నారు క్రైస్తవులు తమకు తాము చదువుట నేర్చుకొనినప్పుడు మత వ్యాపారములో ఉన్నవారిని వారు అంగీకరించరు (2 కొరింథీ. 2:17).

ఏక దేవమతాలు లోకసమాజముల ద్వారా క్రైస్తవులు, యూదులు, ముస్లీమ్ లుగా గుర్తింపు పొందాయి. వారందరికి సాహిత్యము ఉంది, అది ఒక దేవుని నుండేవారు పొందామని చెప్పుకొంటారు. ముస్లీమ్‌లకు ఖురాన్ ఉంది. క్రైస్తవులు, యూదులు బైబిలును కలిగి ఉన్నారు. అయితే యూదులు క్రొత్త నిబంధన భాగమును దైవ ప్రేరితమయినదిగా అంగీకరించరు. ఇలాంటి ఒక మతమునందు నమ్మకము కలిగిన కుటుంబములో పుట్టిన ప్రజలు, వారి "జీవిత పెట్టెలో" తెరవాలని నిర్ణయించుకొన్నట్లయితే, వారికి ఒక ప్రత్యేక సమస్య ఉంటుంది. వారు ఒకే దేవుని గూర్చి నమ్ము ప్రతి గుంపునకు ఆధార మైన సాహిత్యమును చదువుటకు నిర్ణయించుకొనవలసియున్నది. వారిలో ప్రతి గుంపు (ఏక దేవోపాసకులు) దేవుడొక్కడే అని చెప్పుకొంటారు.

యూదుల కుటుంబంలో పుట్టిన పిల్లలు, నజరేయుడైన యేసు, క్రీస్తు అని తీర్మానించు కొనవలసిన అవసరం ఉంది. యూదులు శారా సంతానమైన ఇస్సాకు సంబంధులే దేవుని పిల్లలని, హాగరు సంతానమైన ఇష్మాయేలు సంబంధులు దేవుని కుమారులు కారని ముందే నిర్ణయించుకొనియున్నారు. ముస్లీములు ఇష్మాయేలు సంబంధులు.

ఒక కుటుంబములో పుట్టిన క్రైస్తవులు, "క్రైస్తవ సంఘములు" అని పిలువబడు ఒకదానికి సంబంధించిన వారై ఉంటారు. దేవుని గూర్చిన ప్రత్యేక ఆలోచన ఏర్పరచుకొనుటకు వారు యూదుల ఆచారములను మరియు ముస్లీముల ఖురాన్‌ను జాగ్రత్తగా పఠించవలెను. "సూర్యుని క్రింద జీవితమును" ఆ తరువాత జీవితమును చూచుటకు వారి దృక్పథములో మార్పుచేయు టకు, వారు క్రొత్త నిబంధన బోధలను అనుభవించవలెను. రెండు మతాలు అంగీకర యోగ్యములు కాదని వారు నిర్ణయించుకొన్నట్లయితే, వారింకా దేవుని ప్రజలను గుర్తించవలెను.

తన తండ్రియైన దేవుని కొరకు యేసు కట్టిన సంఘములో విభజనకు యేసు తిరస్కరించినాడు. తత్ఫలితముగా దేవుని ప్రజలమని చెప్పుకొను ప్రతి క్రైస్తవ గుంపు, దేవుని ప్రజలు కాకపోవచ్చును. యోహాను 17:20-23; 1 కొరింథీ.1:10-12 చూడండి. అనేకమంది యువకులు ఈ సందిగ్ధములోనే ఉంటున్నారు. వారి ఎన్నికలేమిటి? వారు సత్యములో జీవిస్తున్నట్లు తెలిసికొనుట కొరకు వారున్న పెట్టెలో ఉండుటకు వారు తీర్మానించుకొనవచ్చును. లేక దేవుని వాక్యమునకు విద్యార్థులు కావచ్చును. విద్యార్థి కావటమే క్రైస్తవునిగా ఉండుట యొక్క అర్థం. "నన్ను **గూర్చియు నా మాటలను గూర్చియు** సిగ్గుపడు వాడెవడో వాని గూర్చి మనుష్యకుమారుడు, తనకును తన తండ్రికిని పరిశుద్ధ దూతలకును కలిగియున్న మహిమతో వచ్చునప్పుడు సిగ్గుపడును" లూకా 9:26 అని యేసుక్రీస్తు చెప్పినాడు. లూకా 8:21; 10:21-24 చూడండి. "సత్యసంబంధియైన ప్రతివాడును నా మాటలు వినును" యోహాను 18:37, 38 అని కూడ యేసుచెప్పెను.

"దేవుడు మానవులకు ఏర్పాటు చేసిన ప్రయాసము బహు కఠినమైనది" అని సొలొమోను ప్రకటించినాడు. ఆదాము హవ్వలు దేవుని నిబంధన మీరిన తరువాత ఈ పరిస్థితి వృద్ధిచెందినది. ప్రకృతిని మరియు మానవులతో ఆయన సంబంధమును దేవుడు కఠినముగా మార్చివేసినాడు. అయితే ఆయన రాజ్యములో పిల్లలను కలిగియుండవలెనను ఆయన కోరిక యింకా నిలిచి యున్నది. రోమా 8:18-30 చూడండి.

ఈ వరుస పాఠములయొక్క గురి, క్రైస్తవులు తమ బైబిలు పఠన అభ్యాసమునకు సంబంధించి వారి "ఆధారపడు పెట్టె" నుండి బయటకు వచ్చునట్లు సహాయపడుట. దేవుని వాక్యభావమేమో చెప్పునట్లు క్రైస్తవులు కొన్ని సార్లు యితరులపై ఆధారపడతారు; అయితే ప్రతి వ్యక్తి "దేవుని వాక్యమును వినుట ద్వారా విశ్వాసము వస్తుంది." వ్యక్తి విశ్వాసములోని ప్రతిమూలకము, వారు

నేర్చుకొనిన, నమ్మిన మరియు వారి జీవిత ములో విశ్వాసించుటకు నిర్ణయించుకొనిన ప్రత్యేక విషయమవుతుంది. వాక్యముద్వారా రూపింపబడిన జీవితము జీవించుట మరియు దేవునితో సహవసించుట విశ్వాసము (1 యోహాను 1:5, 6).

ఈ వరుస పాఠాలు ఏ సంఘము దేవుని సంఘము అను దానిని గూర్చి మరొక వాదన కాదు. ప్రతి క్రీస్తు శిష్యుని, పతన మార్గములోనికి నడిపించుట మరియు **మానవ జ్ఞానము** ద్వారా "క్రైస్తవమత పెట్టె"గా చెప్పబడి వర్ధిల్లిన దానికి పైగా అతడు, ఆమె నేర్చుకొనునట్లు చేయుట ఈ పాఠముల లక్ష్యము (1 కొరింథీ. 3:19-23). నేడు క్రైస్తవులుగా గుర్తింపబడిన అధిక సంఖ్యాకులైన ప్రజలు, లేఖనముల భావమేమో వారికి చెప్పునట్లు డబ్బిచ్చి పెట్టుకొనిన మత బోధకులపై ఆధారపడియున్నారు (హెబ్రీ. 5:11-14). బోధించు అనేకులు యింకా వారి కుటుంబముల లేక కుటుంబములకు ఇష్టమైన విశ్వవిద్యాలయముల పెట్టెలలో బంధింపబడి ఉన్నారు. బైబిలులో తన పరిశుద్ధాత్మ ద్వారా ఏర్పాటు చేసిన దేవుని జ్ఞానమును అర్థము చేసికొని జీవించుట ద్వారా దేవుని రాజ్యములోనికి మన వ్యక్తిగత "విశ్వాస ద్వారము"ను బార్లాతెరుచుట కొరకు మీలో ప్రతి ఒక్కరి కొరకు మేము ప్రార్థిస్తున్నాము (అపో. కార్య. 14:27; 1 కొరింథీ. 2:10-16).

ఈ వరుస పాఠములలో ఉపయోగించిన పద్ధతి వరుస విషయ పఠనములోనికి ప్రవేశించుట. ఉదాహరణకు, మొదటి పాఠము "సృష్టికి ముందు దేవుని మనస్సు" అని పేరు పెట్టబడినది. ఆయన లోకమును సృష్టించి ఆదామును నిర్మించకముందు ఆయన మనస్సులో ఏమిఉన్నది? మన వ్యక్తి గత సృష్టి కొరకు దేవుని ఉద్దేశము దేనిని గూర్చినదైయున్నది? అది తెలియజేయబడిన సందర్భములో ప్రతి దైవిక సమా చారమును బయలుపరచు ప్రతి లేఖనమును అర్థము చేసికొనుట మన సవాలైయున్నది. విషయమును అర్థము చేసికొనిన తరువాత ఈ సమాచారమును మనము పూర్తిగా నమ్మినామా అని మనలను మనము అడుగుకొనవలెను. తరువాత అంతట పర్యవేక్షించి యున్న "ఆయన నన్ను సృజింపక ముందు నా కొరకైన దేవుని మనస్సును గూర్చి, నేను చదివి అర్థము చేసికొని నమ్మిన దానికి నా జీవితమును అప్పగించుకొన్నానా?" అను వ్యక్తిగత సవాలు అనుసరిస్తుంది.

ఒక వ్యక్తి సృష్టికొరకైన దేవుని ఉద్దేశమునందు అతడు/ఆమె విశ్వాసముంచుటకు నిర్ణయించుకొనినట్లయితే, వారు ఆత్మీయ విషయములోను దేవుని వాక్య పఠనములో ముందుకు కదలుటకు సిద్ధపడతారు. ఉదాహరణకు, దేవుడు మానవులను ఎందుకు సృజించినాడు అను దానిలో విశ్వాసము వృద్ధిచెందిన తరువాత, అతడు/ఆమె దేవుడు జీవాత్మలను ఎలా సృజించినాడను దానిలో విశ్వాసము వృద్ధిచేసికొనుట నేర్చుకొనవలెను (ఆది. 1:27). మరొక ప్రక్క, "దేవుని వాక్యమును విను ఆధారపడు పెట్టె"నందు ఒక క్రైస్తవుడు చిక్కుపడినట్లయితే, వారి విశ్వాసమును పరీక్షించుకొన నిష్టపడక వారు వారి ఆధారపడు పెట్టెనందు "మూసివేయబడి" ఉంటారు (2 కొరింథీ. 13:5). వారి జీవితము ఇతరులు నమ్ముదాని హద్దులో ఉంటుంది.

మనలో ప్రతి ఒక్కరు అనేక విధములుగా దేవునిపై మరియు ఇతర మనుష్యు లపై ఆధారపడి ఉంటాము. ఇది "ఆధారపడు పెట్టె"గా చెప్పబడలేదు. ఈ మానసిక, ఆత్మీయ సమస్యతో ఉన్న ప్రజలు, జీవితములో వారి విషయములలో ఇతరులు బాధ్యత వహించాలని నిర్ణయించుకొంటారు. ఈ విధమైన పెట్టెలో ఉన్న క్రైస్తవుల యొక్క ఫలితము, నిరంతరముగా సంఘములో విభజనకు ఆజ్యముపోయు, వ్యాపార ప్రజలు తమ మహిమ కొరకు, దురాశ కొరకు సంఘమును వాడుకొనుటకు అనుమతి స్తుంది (2 కొరింథీ. 11:18-21; 2 తిమోతి 2:14-16). "కావున మనము వినిన సంగతు లను విడిచిపెట్టి కొట్టుకొనిపోకుండునట్లు వాటి యందు మరి విశేష జాగ్రత్త కలిగి యుండవలెను" హెబ్రీ. 2:1.

ఈ పఠనములో మనము "దేవుడు మనలను ఎందుకు ఎలా సృజించినాడు?" అను ప్రశ్నలకు జవాబుల కొరకు చూస్తున్నాము. దేవుని సృష్టిలో తప్పెక్కడ జరిగినదో మరియు పాపము, మరణము అను మన సమస్యలను గూర్చి ఆయన ఏమి చేసినాడో అర్థము చేసికొనుటకు మనము చూస్తున్నాము. దేవుని వాక్యములో ఈ ప్రశ్నలకు సాధారణ పద్ధతిలో జవాబు యివ్వబడినది; అయితే మనము మన మనస్సులలో అర్థము తెలిసికొనుటకంటే ఎక్కువ చేయాలి. మొదట మనము దేవుని వాక్యము తెలియజేయబడిన సందర్భములోనే దానిని అర్థము చేసికొని దానియందు విశ్వాస ముంచవలెను. తరువాత, మనము నేర్చుకొనిన దానిపై ఆధారపడి "విశ్వాస ద్వార మును" పొడిగించవలెను (రోమా 10:17). ఈ విధమైన పఠనము మనకు దేవుని కుటుంబములో సభ్యత్వమును, అనగా దేవుని రాజ్యములో పౌరసత్వమును, మనము "సూర్యుని క్రింద" జీవిస్తూ ఉండగానే అనుగ్రహిస్తుంది (ఫిలిప్పీ 3:20, 21).